ప్రశాంతంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు



ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ

చిన్నారులకు చాక్లెట్‌లు అందిస్తున్న సీపీ సీవీ ఆనంద్

చార్మినార్, మార్చి 31: రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు పాతనగరం లో ప్రశాంతంగా ముగిసాయి. చారిత్రక మక్కామసీద్, మీరాలం ఈద్గా లో నగరం నలుమూలల నుంచి తరలి వచ్చిన వేలాది మంది ముస్లింలు సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు. మీరాలం ఈద్గాలో హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ,రాజకీయ నాయకులు ప్రార్థనలు చేశారు. మత పెద్దలు ఈదుల్ ఫితర్ ప్రార్థనల అనంతరం సమాజహితానికి కట్టుబడి ఉండాలని సూచించారు. హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ వ్యక్తిగతంగాను పార్టీ పరంగాను ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

శుభాకాంక్షలు తెలిపిన సీపీ ..

మీరాలం ఈద్గా వద్ద నగర పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేశారు. రంజాన్ ప్రార్థనలో పాల్గొన్న వారికి నగర పోలీసుల తరపున శుభాకాంక్షలు అందించారు. చిన్నారులకు చాక్లేట్స్ అందిస్తూ వారిలో సంతోషాలను నింపారు. సీపీ సి.వి. ఆనంద్ , రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్) సందర్భంగా మీరాలం ఈద్గా వద్ద బందోబస్తును పర్యవేక్షించారు. పోలీసుల తరపున ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. అందరు సుఖ శాంతులతో ఉండాలని కోరుకుంటున్నారు. రంజాన్ మాసంలో ఎలాంటి ఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసిందన్నారు. ముస్లింలకు షాపింగ్‌కు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామని గుర్తు చేశారు. రంజాన్ మాసంలో ప్రార్థనల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. కార్యక్రమంలో అడిషనల్ సీపీ విక్రం సింగ్ మాన్, జాయింట్ సీపీ ట్రాఫిక్ జోయల్ డెవిస్, సౌత్ జోన్ డీసీపీ స్నేహా మెహ్రా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

చారిత్రక మక్కాలో ఎమ్మెల్యే: చార్మినార్ సమీపంని చారిత్రక మక్కా మసీదులో చార్మినార్ ఎమ్మెల్యే జూల్ఫీకర్ అలీ రంజాన్ ప్రార్థనలు చేశారు. మక్కా మసీదు మౌలానాచే నిర్వహించిన నమాజ్ అనంతరం స్థానికులను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా రంజాన్ ప్రార్థనలు

అంబర్ పేట : ప్రేమ, దయ, సహనం, సంతోషాల కలయిక అయిన రంజాన్ ప్రార్థనలు అంబర్‌పేట నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. కాచిగూడ, నల్లకుంట, గోల్నాక, అంబర్ పేట, బాగ్‌అంబర్ పేట డివిజన్లలో ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని అంబర్‌పేటలో సామూహిక ప్రార్థనలు చేశారు. నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నరసింహారెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలోనయీం, మోసిన్, యూసుఫ్ షరీఫ్ పాల్గొన్నారు.

గోల్నాక, మార్చి 31 : రంజాన్ పర్వదినాన్ని అంబర్‌పేట నియోజకవర్గంలో భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. సోమవారం అంబర్ పేట మున్సిపల్ మైదానంలో వేలాది మంది ముస్లింలు సామూహిక ప్రార్థనలు చేశారు. కార్పొరేటర్లు విజయ్‌కుమార్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు పులి జగన్, కె.పద్మావతిరెడ్డి, పలు పార్టీల నాయకులు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అంబర్‌పేట ఈద్గా మైదానానికి ప్రార్థనలకు తరలివచ్చిన ముస్లింలకు అంబర్‌పేట ఇన్‌స్పెక్టర్ డి.అశోక్ నేతృత్వంలో కట్టు దిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.



అంబర్‌పేట మున్సిపల్ మైదానంలో సామూహిక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎర్రబోలు నర్సింహారెడ్డి



గోల్నాక : మున్సిపల్ మైదానంలో ముస్లిం మత పెద్దలతో పలు పార్టీల నాయకులు

ముస్లింలకు పాలు పంపిణీ

కాచిగూడ : రంజాన్ సందర్భంగా సంఘ సేవకుడు లడ్డు యాదవ్ యువసేన ఆధ్వర్యంలో 200 మంది పేద ముస్లింలకు 2 లీటర్ల చొప్పున పాలను లడ్డు యాదవ్ చెప్పల్‌బజార్లో పంపిణీ చేశారు. సేవాభావంతో పనిచేసినప్పుడే గుర్తింపు ఉంటుందని, యువత సేవాభావం అలవర్చుకోవాలని సూచించారు. వినోద్ మామ, సమయ్ పాల్గొన్నారు.

రంజాన్ సందర్భంగా హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి శుభాకాంక్షలు తెలిపిన ఎంఐఎం నాయకులు బాలాదిత్య యాదవ్, సాయి



అక్బరుద్దీన్ ఒవైసీకి శుభాకాంక్షలు తెలిపిన స్వామి యాదవ్

కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్‌కు శుభాకాంక్షలు తెలిపిన కార్వాన్ కార్పొరేటర్ స్వామియాదవ్

సన్మానం

బీసీల ముద్దుబిడ్డ ప్రొఫెసర్ దాసోజు శ్రవణ్ ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైనందుకు కార్వాన్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమం సీనియర్ నాయకులు శ్రీధర్‌సాగర్ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో బీసీ కుల సంఘాల సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు ముత్యాల భాస్కర్ నేత, సురేందర్ రెడ్డి, బాబు సాగర్, కె.ప్రేమ్‌కుమార్, చిరు నేత, పుట్ట రాములు ముదిరాజ్ పాల్గొన్నారు.

- మెహదీపట్నం

రంజాన్‌ను పురస్కరించుకొని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్‌ను బీఆర్ఎస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోడూరు శ్రీధర్ సాగర్, సురేందర్ రెడ్డి, ముత్యాల భాస్కర్, చిరు, ప్రేమ్ పాల్గొన్నారు.

- మెహదీపట్నం

మెహదీపట్నం : రంజాన్ పండుగను నాంపల్లి, కార్వాన్ నియోజకవర్గంలో ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. మెహిదీపట్నం, మల్లేపల్లి, మాసాబ్ ట్యాంక్, ఆసిఫ్ నగర్, టోలిచౌకి, గోల్కొండ, లంగర్ హౌస్ ప్రాంతాల్లో ఉదయం మసీదులు, ఈద్గా మైదానాల్లో సామూహిక ప్రార్థనలు చేశారు. గోల్కొండలో జరిగిన సామూహిక ప్రాంతంలో కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్, మాసాబ్ ట్యాంక్ ఈద్గా మైదానంలో జరిగిన ప్రార్థనల్లో నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మజీద్ హుస్సేన్లు పాల్గొన్నారు. దక్షిణ, పశ్చిమ మండలం డీసీపీ చంద్రమోహన్ పర్యవేక్షణలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

ఎంఐఎం నాయకుడు సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ17వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయనకు పార్టీ నాయకులు నివాళులర్పించారు. ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, శాసనసభ పక్ష నాయకుడు, చాంద్రాయణ గుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యేలు జాఫర్ హుస్సేన్ మీరాజ్, కౌసర్ మొయినుద్దీన్, జుల్ఫికర్ అలీ, మోబిన్, మాజీద్ హుస్సేన్ పాల్గొన్నారు.

- మెహదీపట్నం

బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలి

రవీంద్రభారతి, మార్చి 31 : సమయం వచ్చినప్పుడల్లా ప్రధానిమోదీ తాను బీసీ అని చెప్పుకోవడం కాదు. బీసీలపై చిత్తశుద్ధి ఉంటే రిజర్వేషన్లకు 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని పార్లమెంట్‌లో ఆమోదించాలని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు రాచాల యుగంధర్ గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జంతర్ మంతర్‌లో ఏప్రిల్ 2న బీసీ సంఘాల ఆధ్వర్యంలో జరగబోయే బీసీల మహాధర్నా కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను బీసీ సంఘాల నాయకులతో కలిసి పరిశీలించారు. రాచాల మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో తీర్మానంలో చేశారన్నారు. రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, మహేశ్ కుమార్‌గౌడ్, పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీల వైపా.. లేదా అగ్రకులాల వైపా తేల్చుకోవాలని .. పేదల వైపు ఉంటారో.. పెట్టుబడిదారులవైపు ఉంటారో నిర్ణయించుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు.తెలంగాణ మాదిరిగా అన్ని రాష్ట్రాల్లో కులగణన చేయాలని, మెజార్టీగా ఉన్న బీసీల కోసం కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం జరగబోయే మహాధర్నాకు వచ్చే వారికి ప్రత్యేక రైలు సదుపాయం, భోజన వసతి కల్పించామన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేకపోతుల నరేందర్‌గౌడ్, జాతీయ ఓబీసీ అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ, జైగౌడ్ ఉద్యమ జాతీయ అధ్యక్షుడు వట్టికూట రామారావు గౌడ్, ఓబీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు కిరణ్ కుమార్, అశోక్, బడేసాబ్, చింతపల్లి సతీశ్, విక్రమ్‌గౌడ్, అంజన్న యాదవ్, రామన్ గౌడ్ పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ యుగంధర్‌గౌడ్, రామకృష్ణ

కొండాపూర్ : మాదాపూర్‌లోని శిల్పారామంలో కొనసాగుతున్న ఉగాది వసంతోత్సవాల్లో మూడోరోజు సాంస్కృతిక ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. నాట్య గురువులు శీనయ్య శిష్య బృందం కూచిపూడి ప్రదర్శన అలరించింది. భవిష్య, హ్రీతిక, వార్షిత, హంసిని, సిద్ధి, మేఘన, శాన్వి, ఈషా కృష్ణ, సాన్విక, గౌరీ, రుషిక, ఇందీవరా, సమీనా, ద్రువి, జాన్వీ, రిద్ధి, దీప్సిక ప్రదర్శించి మెప్పించారు.

భాగ్యనగర్ శ్రీరామనవమి ఉత్సవ సమితి కార్యాలయం ప్రారంభం

భాగ్యనగర్ శ్రీరామనవమి ఉత్సవ సమితి కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కమిటీ చైర్మన్ డాక్టర్ భగవంతరావు, ప్రధాన కార్యదర్శి గోవింద్ నారాయణ రాఠి,

అబిడ్స్, మార్చి 31 : భాగ్యనగర్ శ్రీరామనవమి ఉత్సవ సమితి కార్యాలయం ప్రారంభమైంది. సిద్ధంబర్ బజార్ లోని బాహితిభవన్లో కమిటీ చైర్మన్ డాక్టర్ భగవంతరావు, ప్రధాన కార్యదర్శి గోవింద్ నారాయణ రాఠి, కమిటీ సభ్యులు కరుడి మాల్ నరసింహ పూరియా పూజలు నిర్వహించి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆలయ పూజారి రాజు మహారాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ డాక్టర్ భగవంతరావు మాట్లాడుతూ.. సనాతన ధర్మాన్ని కాపాడేందుకు శ్రీరామనవమి ఉత్సవ సమితి ఊరేగింపు నిర్వహించే అవసరం ఉందదన్నారు. ప్రధాన కార్యదర్శి గోవింద నారాయణ రాఠి మాట్లాడుతూ.. 2010 నుంచి శ్రీరామనవమి ఊరేగింపును కమిటీ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

2024 వరకు జరిగిన ఈ ఊరేగింపులో పోలీసుశాఖ అన్నిఏర్పాట్లు చేపట్టిందని ఈసారి కూడా పోలీసుశాఖ ఏర్పాటు చేస్తుందని ఆశాభవం వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ నుంచి ఆశించిన మేరకు సహకారం అందరం లేదని వాపోయారు. అధికారులు స్పందించి ఏర్పాట్లు చేపట్టాలని కోరారు. ఉపాధ్యక్షులు మాజీ కార్పొరేటర్ మెట్టు వైకుంఠం ఆధ్వర్యంలో ఆవును పూజించి పచ్చడి ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ మోహన్ గుప్తా, శ్రీరామ్ వ్యాస్, కార్పొరేటర్ రాకేశ్‌జైస్వాల్, కమల్ సింగ్, రాజాసింగ్, నటరాజ్ నాంధారి, గోల్కొండ ప్రెసిడెంట్ ఉమామహేంద్ర, అశోక్, గాంధీ, మురళి, రాము, విజయ్, అశ్విన్, సుమిత్రా, పరమేశ్వరి సింగ్, పవన్ మిశ్రా, సంజయ్ ,వెంకటేష్, అరుణ జ్యోతి, రఘునందన్ యాదవ్, చింత సామామూర్తి, నిరంజన్ యాదవ్, సంతోష్, బంగారు సంతోష్, రాజేశ్ శర్మ, శ్రీకృష్ణ శరకేశ్ శర్మ , జుగల్ సోనీ, రవి పాల్గొన్నారు.

హిందీ ప్రచార సభ పరిరక్షణకు కృషి

తెలంగాణ హిందీ ప్రచార సభ డైరీని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

అబిడ్స్ : తెలంగాణ హిందీ ప్రచార సభ పరిరక్షణకు కృషి చేస్తానని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హామీ ఇచ్చారని తెలంగాణ హిందీ ప్రచార సభ ప్రతినిధులు పేర్కొన్నారు. సోమవారం నాంపల్లి లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ హిందీ ప్రచార సభ ప్రతినిధులు,కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తో సమావేశమయ్యారు.రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా గుర్తింపు లేని ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కొనసాగుతూ అక్రమాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఉన్నత న్యాయస్థానం హిందీ ప్రచార సభ మొత్తాన్ని స్వాధీనం చేసుకోవాలని హైదరాబాద్ కలెక్టర్‌కు జడ్జ్‌మెంట్ ఇవ్వడం జరిగిందని తెలంగాణ హిందీ ప్రచారసభ ప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకెళ్తు పలు అంశాలపై వినతిపత్రం అందజేశారు. తెలంగాణ హిందీ ప్రచార సభ పరిరక్షణకు కృషిచేస్తానని హామీ ఇచ్చినట్లు సభ ప్రతినిధులు తెలిపారు. తెలంగాణ హిందీ ప్రచార సభ డైరీని సభ ప్రతినిధులు, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, చికోటి ప్రవీణ్‌తో కలసి కేంద్రమంత్రి ఆవిష్కరించారు. కార్యక్రమంలో హిందీ ప్రచార సభ ట్రస్ట్ మెంబెర్ ఎస్.నర్సింహా రెడ్డి, తెలంగాణ హిందీప్రచార సభ హైదరాబాద్ అధ్యక్షుడు జి.గాంధీ, రవి కుమార్, రామా మోహనాచారి, ప్రేమ్ కుమార్, ఎం.సురేందర్, హెచ్.ఆనంద్ కుమార్, ఆర్.పి.కపూర్, సభ న్యాయ సలహాదారు మోహన్ రావు పాల్గొన్నారు.

ప్రాచీన కళలను కాపాడుకోవాలి

నృత్య కళాకారులతో సంస్కార భారతి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కె.వి.వి. శర్మ, సంస్థ అధ్యక్షురాలు పద్మకల్యాణ్

కాచిగూడ : ప్రాచీన కళలను కాపాడుకోవాలని వ్యక్తలు అన్నారు. ఉగాదిని పురస్కరించుకొని సంచలన స్కూల్ ఆఫ్ డ్యాన్స్ ఆధ్వరంలో వసంతోత్సవం పేరిట కూచిపూడి ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంస్కార భారతి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కె.వి.వి. శర్మ, సంస్థ అధ్యక్షురాలు పద్మ కల్యాణ్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. సంప్రదాయ కళలకు పురాతన చరిత్ర ఉందని, నాడు రాజులు వివిధ రూపాల్లో పోషించిన పలు రకాల కళలకు ఆదరణ ఉండేదని, నేడు ఆదరణ కరువైందన్నారు. సంచలన స్కూల్స్ ఆఫ్ డ్యాన్స్ ఆధ్వరంలో విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ, కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్రహ్మశ్రీ సంతోష్‌శర్మ, పాల్గొన్నారు.

చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

బండమైసమ్మనగర్ చౌరస్తాలో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ముఠా గోపాల్

కవాడిగూడ : ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. బండమైసమ్మ నగర్ బస్తీకమిటీ ఆధ్వర్యంలో చౌరస్తాలో చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహతో కలసి ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కవాడిగూడ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్‌యాదవ్, నాయకులు కల్వ గోపి, సాయికృష్ణ, సంతోష్, రమణ, అభి, మేకల శ్రీనివాస్‌యాదవ్, రాజేశ్, శివ, మహేశ్, సురేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

క్యాండిల్ ర్యాలీకి అనుమతి ఇవ్వాలి

బొల్లారం : పాస్టర్ ప్రవీణ్ పగడాల ఇటీవల రాజమండ్రి ప్రాంతంలో అనుమానాస్పదంగా మృతి చెందిన నేపథ్యంలో కంటోన్మెంట్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ తో సంతాపం తెలిపేందుకు కంటోన్మెంట్ క్రైస్తవ ఫెలోషిప్ నిర్ణయం చేసింది. ఏప్రిల్ 5వ తేదీని సాయంత్రం తిరుమలగిరిలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజుకు సోమవారం వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. ప్రవీణ్ పగడాల మరణం క్రైస్తవ లోకానికి తీరని లోటని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ పాస్టర్ జూలియస్ సంతు, జనరల్ సెక్రటరీ మనోహర్, పాస్టర్ మత్యూశ్, పాస్టర్ రత్నం, పాస్టర్ చార్లెస్, పాస్టర్ శేఖర్, వరుణ్ రీఛర్డ్, మహేశ్, రాకేశ్, జీవతర్నం, సాల్మోన్, బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ సభ్యుడు ఎన్ రాజేందర్ పాల్గొన్నారు.

ఎంఐఎం శాసనసభ పక్ష నాయకుడు అక్బరుద్దీన్ ఒవైసీ కి రంజాన్ శుభాకాంక్షలు

మెహిదీపట్నం ఎంఐఎం శాసనసభ పక్ష నాయకుడు చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీకి సోమవారం రాత్రి కార్వాన్ నియోజకవర్గం ఎంఐఎం నాయకులు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నానల్ నగర్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్, కార్పొరేటర్ల ప్రతినిధులు మహమ్మద్ హరున్ ఫర్వాన్, వజీ ఉజ్జమ సిద్ధిఖీ, ఆమీర్ పాల్గొన్నారు.